


19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 04 సెప్టెంబర్ 2025 పేజీలు : 8


## ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ

**-హైదరాబాద్‌లో జాగర్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభం**
**-కొత్తగా 180 మందికి, రాబోయే రోజుల్లో 500 మందికి ఉపాధి**
**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 3 :** తెలంగాణను 'ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్' గా మార్చడమే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైటెక్ సిటీలో అమెరికాకు చెందిన ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ ప్రొక్యూర్ మెంట్, సప్లయర్ కొలాబరేషన్ సంస్థ జాగర్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'ఒక్క టెక్నాలజీనే కాకుండా అన్ని రంగాలకు చెందిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారింది. ఈ జాబితాలో జాగర్ కూడా చేరడంతో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది. కొత్తగా ప్రారంభమైన ఈ జీసీసీ ద్వారా కొత్తగా 180 మందికి ఉపాధి లభిస్తుంది. రాబోయే రోజుల్లో ఆ సంఖ్య 500కు చేరుతుంది' అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'జాగర్ ఏఐ ప్లాట్ ఫాం, ఏఐ ఆధారిత ప్రొక్యూర్‌మెంట్ పరిష్కారాల అభివృద్ధికి ఈ జీసీసీ ఒక వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తయారీ, విద్య, ఎఫ్ఎంసీజీ, రిటైల్ తదితర రంగాలకు సాఫ్ట్‌వేర్, క్లౌడ్ ఆపరేషన్ సేవలను అం దిస్తుంది' అని తెలిపారు. 'జీసీసీల ఏర్పా టుకు తెలంగాణ అనుకూలం. దేశంలోనే ఎక్కడా లేని విధంగా గతేడాదిలో 70 జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది 100 జీసీసీలను కొత్తగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చెప్పారు. 'ఏఐ రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేకంగా ఏఐ సిటీని అభివృద్ధి చేయనున్నాం.

-2లో

## కాళేశ్వరం స్కాం విషయంలో

# కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు పాటిస్తోంది

**-బీఆర్ఎస్ స్కాంలను నిరూపించడంలో కాంగ్రెస్ లీగల్ టీం పూర్తిగా విఫలమైంది**
**-ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నాయి**
**-వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం**
**-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**





**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 3 :** ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించిందన్నారు. కాళేశ్వరం విచారణ విషయంలో కాంగ్రెస్ పార్టీ డబుల్ గేమ్ ఆడుతోందన్నారు. అసెంబ్లీలో సీబీఐ విచారణ చేయాలని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం... హైకోర్టులో మాత్రం సరైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు రిలీఫ్ వచ్చేలా చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన స్కాంల విషయంలో ఎడతెరిపి లేని విచారణలతో జాప్యం చేస్తూ దోషులు తప్పించుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై నివేదిక వచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అంశంతోపాటు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ కేసు, గొర్రెల స్కాం కేసులను సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. నక్సలిజం ఫిలాసఫీ అని రేవంత్ రెడ్డి మాట్లాడితే కాంగ్రెస్ కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి దానికి అనుకూలంగా మాట్లాడటం విడ్డూరమన్నారు. నక్సలైట్లు కాల్చి చంపిన కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులైన శ్రీధర్ బాబు, పర్ణికారెడ్డి నక్సలిజం ఫిలాసఫీని ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల విషయంలో కేంద్రం వెరీ క్లియర్ గా ఉందని, వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని అంతమొందించి తీరుతామని ఉద్ఘాటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పగ్గాలు చేపట్టాక తొలిసారి కరీంనగర్ కు విచ్చేసిన నూతన అధ్యక్షులు రామచంద్రావుకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా కరీంనగర్ లోని కొండా సత్యలక్ష్మీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చే లేదు. ఇండ్లు లేక జనం అల్లాడుతున్నరు. కేంద్ర నిధులు దారి మళ్లుతున్నాయి. 6 గ్యారంటీలపై

-2లో

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి

**-ఉపాధ్యాయుల సేవను వెలకట్టలేం**
**-పాఠశాల విద్యలో జిల్లా ఆదర్శంగా నిలవాలి**
**- కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 3 :** విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లి లాంటి వారని, వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని, తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100% పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందని అన్నారు. పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమే కాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ సేవలను గోప్యంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ

-2లో

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

# అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి**
**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 3 :** అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి గత పది సంవత్సరాలలో ఒక్క ఇల్లు నిర్మాణం చేయలేదని, ఇంటి నిర్మాణ కార్యక్రమానికి 3 లక్షల కాగితం ఇచ్చిన అది కాగితంగానే మిగిలి పోయిందన్నారు. నాడు వైఎస్‌రాజశేఖర్ రెడ్డి హయాంలో సాచ్యులేషన్ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇంటి నిర్మించామని, మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంటి నిర్మాణాలకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వడం లేదని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇండ్లు రాష్ట్రంలో 4 లక్షల ఇండ్లు గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నిర్మాణం 20,000 కోట్ల నిధులతో ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు

-2లో

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

# అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అమలు చేసి ప్రతి ఒక్కరు సన్నబియ్యం తినేల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనులు చేసిందన్నారు. కల్లెడ గీత కార్మికుల కోసం యశ్వంత్ రావుపేట్ రోడ్ మట్టి గుట్టకు ఈత వనం ఏర్పాటు చేశానన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. నిత్యం ప్రజాసేవలోనే ఉంటానని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరే విదంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి

అభినందనలు తెలిపారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన 95 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలను బహుమతులుగా అందజేశారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సృజనాత్మకతతో ఈ గడియారంలో పాఠశాల విద్యలో అవలంబించాల్సిన 12 అంశాలను సూచికలుగా పొందుపరిచి రూపొందించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రవేశపెట్టిన "లాంగ్వేజ్ లాంతర్న్" ( ఇంగ్లీష్/ హిందీ/ తెలుగు క్లబ్)కు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ

ప్రపంచానికి ఏఐ నిపుణులను అందించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయబోతున్నాం' అని చెప్పారు. కార్యక్రమంలో జాగర్ సీఈఓ ఆండ్రూ రోస్కో, చీఫ్ డిజిటల్ & ఏఐ ఆఫీసర్ %-% డెవలప్ మెంట్ గోపీనాథ్ పోలవరపు, చీఫ్ కస్టమర్ ఆఫీసర్ ట్రాయ్ మేయర్ తదితరులు పాల్గొన్నారు.

## బహరేన్‌లో వినాయక చవితి వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 3 :** పద్మశాలి సమాజ్ బహరేన్ ఆధ్వర్యంలో బుధవారం వినాయకచవితి వేడుకలు మహారాష్ట్ర కల్చరల్ హాల్ మనామలో అంగరంగ వైభవంగా జరిగాయి. బహరైన్ లో నివసిస్తున్న పద్మశాలీయులు అందరూ కుటుంబ సమేతంగా హాజరై వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పద్మశాలి సమాజ్ బహరైన్ 10 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా సభ్యులందరూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలకు పద్మశాలి సమాజ్ బహరైన్ గౌరవ అధ్యక్షులు అల్లే గంగాధర్ నేత, అధ్యక్షులు దొంతల శంకర్ నేత, ఉపాధ్యక్షులు బాలే శ్రీధర్ నేత, ప్రధాన కార్యదర్శి అవధూత నరేష్ నేత, కోశాధికారి మేరుగు శ్రీనివాస్ నేత, జాయింట్ సెక్రటరీలు: కాచర్ల వంశి నేత, జోగనాగరాజు నేత,సభ్యత్వ కార్యదర్శి దీకొండ శ్యాంప్రసాద్ నేత, మీడియా సెక్రెటరీ: సాంబారి కార్తీక్ నేత, సాంస్కృతిక కార్యదర్శి: జక్కుల కిరణ్ నేత, సంక్షేమ కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్ నేత, సలహా కమిటీ సభ్యులు వేముల కృష్ణ నేత, యేముల సుధాకర్ నేత, గంగుల సుదర్శన్ నేత, భోగ సత్యనారాయణ నేత, నాయిని మధు నేత, దూలం రాజశేఖర్ నేత, బాలే పరమేశ్వర్ నేత, బొల్లావత్రి చిన్న భూమేశ్వర్ నేత ,పెంబి. మహేందర్ నేత ఇతర సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో వైభవంగా వినాయక నవరాత్రోత్సవాలు





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 3:** గణపతిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు అస్టైశ్వర్యాలు అధికంగా సిద్ధిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకురాలు డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని శివవీధిలో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహాగణపతికి మహానేవిద్యం సమర్పణ కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఆనందాన్ని స్థాయిని ముఖ్యంగా సమాజంలో నూతన ఉత్సాహం వస్తుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ గణపతిని నిత్యం ఆరాధించాలని మరియు ఎదురవుతున్నటు వంటి సమస్యలకు మార్గాన్ని చూపేటటువంటి దేవుడు ఆ మహాగణపతి అని గుర్తు చేశారు. భగవంతుని పూజ చేయడం వలన ఎన్నో సత్ఫలితాలు వస్తాయని ముఖ్యంగా ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామని వారు అభిప్రాయపడ్డారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆరంభం నాటి నుండి సాంప్రదాయ బద్ధంగా మట్టి గణపతిని ప్రతిష్టిస్తూ విద్యార్థుల్లో భక్తి శ్రద్ధలను పెంపొందించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా గణనాధునికి సుమారు 100 పైగా వివిధ ప్రసాదాలతో మహా నైవేద్యం సమర్పించడం జరిగిందని వారు చెప్పారు. అదేవిధంగా శ్రీ మహాగణపతికి సుమారు 30 రకాల పుష్పాలతో మహాపుష్పాభిషేకం కార్యక్రమాన్ని వేడుకగా వేద మంత్రోచ్చారణ మధ్య వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి వినాయకుని వైభవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం స్కాం విషయంలో

# కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు పాటిస్తోంది

**మొదటి పేజీ తరువాయి...** చర్చ లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు లేక విద్యార్థులు అల్లాడుతున్నరు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయి రోగులు బాధ పడుతున్నరు. ఉద్యోగులు అనేక సమస్యలతో బాధపడుతున్నరు. వీటిపై అసలు అసెంబ్లీలో చర్చలే జరగడం లేదు. ప్రజా సమస్యలపై చర్చించకుండా ప్రజల దారి మళ్లించేందుకు అసెంబ్లీలో కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నాయి.ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం. కేసీఆర్ సొంత బిడ్డ కేసీఆర్ కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని మొట్టమొదట డిమాండ్ చేసింది నేనే. 20 నెలలుగా విచారణ చేయకుండా కేసును నీరుగార్చిన చరిత్ర కాంగ్రెస్ దే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికతో సంబంధం లేకుండా ఎందుకు సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయడం లేదు? కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు, అధికారుల ఇండ్లపై దాడుల్లో వందల, వేల కోట్ల రూపాయల ఆస్తులు బయటపడ్డాయి... జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై చర్యలేవి? యాక్షన్ టేకెన్ రిపోర్ట్(ఏటీఆర్) ఏది? సీబీఐకి ఇచ్చి చేతులు దులుపుకుని కోర్టులో సరైన వాదనలు విన్పించకుండా కేసును నీరుగార్చి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాలనే కుట్రలు చేస్తారా? కాళేశ్వరంపై వాదనలు విన్పించడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలైమంది. కాళేశ్వరం అవినీతి, అక్రమాలపై నేరుగా ఆధారాలు చూపుతూ సీబీఐ విచారణ కోసం లేఖ రాస్తే హైకోర్టులో కేసీఆర్ కు రిలీఫ్ వచ్చేదే కాదు... అట్లా రాయకుండా రెండేం డ్లుగా జాప్యం చేసి కేసును నీరుగార్చారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినాయక ప్రత్యేక పూజలు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, సెప్టెంబర్ 03 :** కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినాయక స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

## గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు.

### -ధర్మపురి సీఐ రాంనర్సింహరెడ్డి

**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 3 :** గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని ధర్మపురి సీఐ రాంనర్సింహరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ సూచనలతో ధర్మపురి పోలీస్ స్టేషన్లో ధర్మపురి మండల గణేష్ మండప నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని, గణేష్ నిమజ్జనానికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, గణేష్ నిర్వాహకులు సమన్వయంతో నిమజ్జనం చేసుకోవాలని, నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదన్నారు.

## మెడల్‌కు ఎంపికైన ఏఎస్ఐకి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, సెప్టెంబర్ 3 :** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన డిఎసిలో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ ఇటీవలే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడలకు ఎంపికయ్యారు. బుధవారం మెట్ పల్లి పట్టణంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి లక్ష్మి దంపతులు, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మైలారపు రాంబాబు సంతోషిణి దంపతులు ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక బోధకులు,ఆయాల నియామకానికి దరఖాస్తులు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 03.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోనూతనంగా మంజూరైన పూర్వ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు స్థంభంపల్లి,కుమ్మరిపల్లి,పాషిగామ,రాంనూర్,మత్తునూర్,లలో 5 గురు బోధకులు,5 గురు ఆయాలను నియమించడానికి జిల్లా కలెక్టర్ అనుమతించడంతో స్థానికుల నుండి దరఖాస్తులు స్వీకరరించ నున్నట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. బోధకులకు 8000,ఆయాలకు 6000 లు గౌరవవేతనం ఉంటుందన్నారు.

## ఎల్వోసీ అందించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 3:** జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ మహంకాళి అశ్విని మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేసుకునే స్థోమత లేకపోవడంతో స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ, జాగిరి శ్రీనివాస్ ఈ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సీఎం సహాయ నిధి ద్వారా అశ్విని చికిత్స నిమిత్తం రూ.3 లక్షల ఎల్వోసీని మంజూరు చేయించారు. బుధవారం మంజూరు చేసిన ఎల్ఓసిని అశ్విని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు అశ్విని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం దిష్టిబొమ్మ దహనం



**చురుకలు ప్రతినిధి, మెట్ పల్లి , సెప్టెంబర్ 03 :** మెట్ పల్లి పట్టణ కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనలతో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.. నిన్న మెట్ పల్లిలో బి ఆర్ ఎస్ నాయకులు సీఎం దిష్టి బొమ్మ దహనం చేయడం అనేది హాస్య స్పదం అని అన్నారు.. ప్రజా ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం పూర్తి స్థాయిలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పేద వారికి, రైతులకు, కార్మికులకు, అదే విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడం మరియు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న మంచి పేరును, ప్రతిష్టను దిగజార్చే విధంగా బి ఆర్ ఎస్ వాళ్ళు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో బి ఆర్ ఎస్ పార్టీని ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదు అని తెలిసి కూడా ఆత్మ పరిశీలన లేకుండా బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న పనులు వ్యర్థం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బుల కోసం అమ్ముడు పోయిన వ్యక్తి అని, డబ్బు కోసం ఎటువంటి పని చేయడానికి అయినా వెనకాడని వ్యక్తి అని, కమిషన్ల కోసం కాంట్రాక్టర్లను కాల్చుకు తిన్నా దుర్మార్గుడు అని అటువంటి డబ్బు మనిషి దగ్గర ఉన్న అనుచరులు కూడా అదే విధానంలో ఉన్నారని అన్నారు...

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పనులు ప్రారంభించాలి

### -ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నంసెప్టెంబర్ (03):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పనులు ప్రారంభించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం అన్నారు. బుధవారం మండలం లోని బర్దిపూర్ గ్రామంలో ఎంపిడిఓ మహ్మద్ సలీం,క్లస్టర్ అదికారి ఎఓ అకు రాజ్ కుమార్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి ఇంకా ఇళ్ళు నిర్మాణం మొదలు పెట్టని వారి ఇళ్లు కివెళ్ళి లబ్ధిదారుల ను కలిసి పనులు ఎందుకు మొదలు పెట్టడం లేదనని రెండు రోజులలో పనులు మొదలు పెట్టేలని అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి లు దివాకర్, శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, కారోబర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తితో ముక్తి పొందడం సాధ్యం

**పౌరాణికులు పురాణం మహేశ్వర శర్మ**





కలియుగంలో ముక్తిని సాధించుటకు భక్తి ఒక్కటే ఏకైక మార్గమని శ్రీమద్భాగవత పురాణం స్పష్టం చేస్తున్నదని ప్రముఖ సంస్కృతాంధ్ర భాషా పండితుడు, శృంగేరీ పీఠం ఆస్థాన పౌరాణికుడు, పురాణం మహేశ్వర శర్మ ఉద్ఘాటించారు. భాద్రపద మాస సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని రామలింగేశ్వరాలయంలో, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, శ్రీ శారదా మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ కార్యక్ర మంలో భాగంగా బుధవారం మహేశ్వరశర్మ, శ్రీ మద్భాగవత పురాణ ప్రవచనం గావిస్తూ, భాగవత పురాణ శ్రవణం ముక్తి దాయకమని, శ్రద్ధతో పురాణ శ్రవణం గావించడం పురాకృత సుకృతమని కలియుగంలో ముక్తిని, తద్వారా జన్మ. రాహిత్యాన్ని పు పొందగల దివ్య సాధనం పురాణ కాలక్షేపమని వివరించారు. అశాంతి, అహింస పేట్రేగిపోతున్న ప్రస్తుత సమాజంలో భక్తిభావాన్ని పెం పొందించు కోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. భాగవత తదంతర్భాగ విషయాలను, సవివరంగా, తాత్విక నేపథ్యాన్ని సోదాహరణంగా, మృదు మధురంగా పండిత పామరులకు అర్ధ మయ్యే రీతిలో వ్యాఖ్యానం గావించారు. పూర్వం శ్రీశుక యోగీంద్రుడు పరీ క్షిన్మహారాజుకు భాగవత శ్రవణం చేసిన నేపథ్యాన్ని వివరిస్తూ, స్వాయంభువ మనువు కుమార్తె దేహహుతి, కర్దముల వివాహం,నారాయణ స్వరూపుడే కపిల పుత్రుడని, కపిలావతారం, కపిలుడు తల్లికి సాంఖ్య, యోగ, తదితర శాస్త్రాల తత్వాన్ని ఉపదేశించుట, జీవునికి అహంకార మమకారాలు ఉన్నంత వరకు మోక్షం కలుగదని కపిల మహర్షి తల్లికి వివరించిన తీరును, దేవహుతి ముక్తి, దక్షయజ్ఞం, ధృవోపాఖ్యానం, అత్రి మహర్షి అనసూయ, దత్తాత్రేయ పుట్టుకలు, దక్షప్రజాపతి శివ ద్వేషం, దక్ష యజ్ఞం, సతీదేవి ఆత్మార్పణం, వీరభద్రునిచే దక్షుని సంహారం, తదితర ప్రధాన ఘట్టాల విశేషాలను సందర్భోచితంగా కమనీయ వ్యాఖ్యానంతో వీనులకు విందుగా వివరించారు. వందలాది శ్రోతలు పురాణ శ్రవణంలో భాగస్వా ములైనారు. సప్తాహ ప్రవచన కార్యక్రమంలో భాగంగా అంతకు ముందు పరమ భాగవతోత్తములు పరీక్షిత్తు మహారాజు ప్రాయోపవిష్టుడై శ్రీశుకాచార్యులను ప్రశ్నించుట, క్రమముక్తి, సద్యోముక్తి, భాగవత లక్షణాలు, బ్రహ్మసృష్టి, స్వాయంభువ మనువు శతరూపుల జన్మ, తదితర అంశాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు.

# ధార్మిక క్షేత్రంలో ఘనంగా వినాయక నవరాత్రులు

రామ కిష్టయ్య సంగన భట్ల



సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సభ్యతా సంస్కృతులకు అనాదిగా నిలయమైన సుప్రసిద్ధ ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి పట్టణంలో గణేశ నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. క్షేత్రంలో పౌరాణిక, చారిత్రిక, ఐతిహాసిక ప్రాధాన్యతను కలిగియున్న శ్రీరామచంద్ర స్థాపిత రామలింగేశ్వరాలయంలో సనా తన సాంప్రదాయ పరంపరానుగత ఆచారం ప్రకారం గణనాయక విగ్రహ ప్రతిష్ఠ గావించి నవరాత్రి ఉత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. పట్టణంలోని శ్రీరామానం దేశ్వర, నర్మదేశ్వర, చంద్ర శేఖర, చంద్రమౌళీశ్వర, రాజరాజేశ్వర, ఓంకారేశ్వర మందిరాలు, శివ పంచా యతనాలతోపాటు కాశెట్టివాడ, బోయవాడ, తెనుగువాడ, సారగమ్మవాడ, హన్మాన్వాడ, పాలెపువాడ, మహేంద్ర యూత్, భగత్ నగర్, యంగ్ యూత్, దంమారో దం యూత్, స్వర్ణ కారుల సంఘం, అంబేద్కర్ యూత్ తదితర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వీధివీధినా, వాడవాడలా గణేశ విగ్రహాలను ప్రతిష్ఠించి, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో సాంప్రదాయ సిద్ధ పూజలొనరించారు. వేదోక్త సాంప్రదాయ పద్ధతిలో, క్షేత్ర ప్రాచీన వారసత్వ ఆచారం ప్రకారం వివిధ ఆల యాలలో ప్రతిష్ఠిత విగ్రహాలకు సంకల్పం, ధ్యానం, ఆర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, మధుపర్కం, స్నానం, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, అక్షతా భరణం, పుష్పాదియుక్త, అగాంధ పూజ, అధిక వింశతిపూజ (21 రకాల ఆకులతో) అథ దుర్వాయుగ్మ పూజ శ్రీవినాయక అష్టోత్తర శతపూజ, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నీరాజనం, సువర్ణ మంత్రపుష్పం, వాయనం, ప్రదక్షిణాది ప్రత్యేక పూజ లను భక్తజన సమక్షంలో నిర్వహిస్తున్నారు. ప్రధానంగా తోట్లవాడ, కాశెట్టి వాడ, బోయవాడ, మామిడివాడ, తెనుగు వాడలలో అతిపెద్ద విగ్రహా లను ప్రతిష్ఠించారు. వివిధ ప్రదేశాలలో గణేశ మంటపాలలో వినాయక చవితి, వినాయక నవరాత్రిల ప్రత్యేకతలను పౌరాణికులు పురాణ శ్రవణం గావిస్తున్నారు. వినాయక నవరాత్రి వేడుకల సందర్భంగా క్షేత్రస్థ వివిధ మందిరాలలో, శివపంచా యతనాలలో, వివిధ కులసంఘాలు, వాడలు, వీధులలో వలసిన ఏర్పాట్లను, పందిళ్లను, మంటపాలను, వేదికలను ఏర్పాటు చేశారు. ఆయా నిర్వాహకుల ఆధ్వర్యంలో నిత్య వినాయక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలను క్రమాను గతంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలి

### -శోభ యాత్రలో అల్లుర్లు సృష్టిస్తే కేసులు

### -ఇబ్రహింపట్నం ఎస్ఐ అనిల్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (03):** వినాయక నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలని,వినాయక నిమజ్జన సమయం లో శోభ యాత్రలో అల్లుర్లు సృష్టిస్తె కేసులు నమెదు చేస్తామని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్ అన్నారు. బుధవారం ఎస్ ఐ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారో అదేవిదంగా నిమజ్జనం చేసుకోని గ్రామలలో ఎలాంటి అల్లర్లు జరగకుండా వినాయక ఉత్సవకమిటిలు క్రమ బద్దిక ́రణగా వెళ్ళలన్నారు.డిజెలు అదికంగా వచ్చె బాక్స్ లతో గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా చుసుకోవలని,నిమజ్జనం పెరిట ఎదురు ఎదురు శోభయాత్రలలో వెళ్ళి గోడవలకు దిగె వారిపైన కేసులు అవుతాయన్నారు.పోలీసు ఎప్పటికప్పుడు నిమజ్జనం పైన పరిశిలిస్తుందని, నిమ జ్జనం సమయం లో చెరువు లు, కుంటలు, గోదావరి వద్ద అప్రమత్తంగా ఉండి నిమజ్జనం చేసుకోవలని లోత్తటు కు వెళ్ళి ప్రాణాపాయం స్థితికి తెచ్చు కోవద్దని సూచించారు. గ్రామాల్లో ఇబ్బందులు ఎదురైతే 100కు డయల్ చేయాలని ఎస్ఐ సూచించారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (03):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని యామపుర్ గ్రామం లో బుధ వారం చెదలు భూమన్న(70) అనే రైతు విధ్యుత్ షాక్ తో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.కుంటుబసభ్యులు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం భూమన్న ఇంటిలో గల మెయిన్ నుండి హల్ రూమ్ లో విధ్యుత్ సప్లాయి అయ్యె బోర్డు వైరు నుండి బెడ్ రూమ్ లోకి వచ్చే వైరు కట్ అయి వైర్ ఇన్సులేషన్ ముట్టుకోవడం తో వర్షాం పడుతున్న క్రమంలో ప్రమాదం జరిగి అక్కడికక్కడే పడి మృతిచెం దారు. మృతుడి కీ భార్య బుచ్చవ్వ ఉన్నారు. మృతుడి కుంటుబన్ని ప్రభుత్వం అదుకోవలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు క్యాతం తిరుపతి కోరారు.

## వినాయక నిమజ్జన
# ఘాట్‌ల పరిశీలించిన ఎంపిడిఓ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (03):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో బుధవారం ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం గ్రామ సంద్శన చేశారు. అనతరం వినాయక నిమజ్జనానికి సంభందించిన గోదావరి నదిప్రాతంలోని కంచుమడుగు, రత్నలమడుగు,ఘాట్ లను పరిశీలించారు.వినాయక నిమజ్జనం కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామం లోని హై మాస్ లైట్స్ ను అమర్చి నిమజ్జనం కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సిబ్బంది చర్యలు చెప్పట్టలని సుచించారు. గ్రామంలోని ఇంటర్నల్ లింక్ రోడ్లలో ప్లాంటేషన్ సైట్ లను పరిశీలించి తగు సూచనలు సిబ్బంది వివరించారు.ప్రతి ఇంటింటికీ పూల మొక్కలను నాటి వాటి సంరక్షణ భాద్యతలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అభివృద్ధి కమిటీ సభ్యులకు సుచించారు.ఈకార్యక్రమంలో యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,పంచాయతీ కార్యదర్శి గుదురు శ్రీకాంత్, అభివృద్ధి కమిటి చైర్మన్ గుమ్మల గంగన్న,అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ దుంపెట మహెష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పనులు ప్రారంభించాలి
### -ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నంసెప్టెంబర్ (03):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పనులు ప్రారంభించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం అన్నారు. బుధవారం మండలం లోని బర్ధిపూర్ గ్రామంలో ఎంపిడిఓ మహ్మద్ సలీం,క్లస్టర్ అదికారి ఎఓ అకు రాజ్ కుమార్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి ఇంకా ఇళ్ళు నిర్మాణం మొదలు పెట్టని వారి ఇళ్ల కివెళ్ళి లబ్ధిదారుల ను కలిసి పనులు ఎందుకు మొదలు పెట్టడం లేదనని రెండు రోజులలో పనులు మొదలు పెట్టేలని అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి లు దివాకర్, శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, కారోబర్ రాజేందర్ పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ రాధ పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు



**చురుకలు ప్రతినిధి :** మెట్‌పెల్లి మండల పెద్దాపూర్ సెప్టెంబర్ 03 : మాజీ జడ్పీటీసీ రాధ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు వరద కెనాల్ లో గల్లంతు కాగా ఈ రోజు వారిని పరామర్శించిన వి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.వారి వెంటమాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి మాజీ జడ్పీటీసీ నాగం భూమన్న నాయకులు ధరిశెట్టి రాజేష్ పెద్దపూర్ గ్రామ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రామ గ్రామన అన్నప్రసాద వితరణలు





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (03):** గణేష్ నవరాత్రి ఉత్సవల సందర్భంగా 9 రోజులు తిరోక్క సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ గ్రామాన గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి నవరాత్రుల్లో స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, పంచామృత అభిషేకాలు అన్నదాన కార్యక్రమాలతో వాడలు కిక్కిరిసిపోతున్నాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా,యమాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్తిపూర్, మూలరాంపూర్ ,ఎర్దండి, కోమటి కొండాపూర్, వర్షకోండ,కోజన్ కొత్తూరు, కేశపూర్, ఇబ్రహీంపట్నం, డబ్బ, అమ్మకపేట్, ఎర్రపూర్ గ్రామాలలో దాదాపు 20 గణపతులను యువజన సంఘులు,కుల సంఘ లు,చిన్నరులు ఎర్పాటు చేయగా బుధవారం ఎనిదవరోజు సందర్భంగా అన్నిగ్రామలలో దాదాపు రెండు ముదు గణేష్ మండపాల వద్ద అన్నప్రసాద వితరణ జరిగింది. స్వామివారికి ప్రత్యేక హారతులు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. గ్రామాలలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సాయంత్రం స్వామివారికి వివిధ రకాల ప్రసాదాలను స్వామివారికి సమర్పించారు. అనంతరం భక్తులు భజన సంకీర్తనలు చేసి స్వామి వారికీ మొక్కలు చెల్లించుకున్నారు.గణేష్ మండపాల వద్ద మండల అదికారులు, పలు పార్టీల నాయకులు ప్రత్యేక పుజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహకులు, ఆయా గ్రామాల నాయకులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేలంపాటలో రూ.11116 ధర పలికిన ప్రెస్ క్లబ్ లో వినాయకుని లడ్డు



**చురకలు విలేఖరి, జగిత్యాల, సెప్టెంబర్, 03:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ లో వినాయక నవరాత్రుల్లో బాగంగా ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు అందుకున్న లడ్డుకు బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పన్నాల లక్ష్మారెడ్డి (మన తెలంగాణ) రూ. 11116 ధరకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు లక్ష్మారెడ్డిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నిర్మాణం తర్వాత గత సంవత్సరం గణపతిని ఐదు రోజుల పాటు పూజించి వారి ఆశీస్సులతో ద్వితీయ సంవత్సరం కూడా గణపయ్యను పూజించుకునే అవకాశం రావడం జర్నలిస్టుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జర్నలిస్టుల ఐకమత్యాన్ని చాటుతూ ప్రతి సంవత్సరం గణపతిని పూజించుకుందామన్నారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ గణపతి వద్ద జగిత్యాల డిఎస్పి రఘు చందర్, సీఐ కరుణాకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్ పారిశ్రామికవేత్త కొండ లక్ష్మణ్, సీనియర్ పాత్రికేయులు రంగారావు, మేడిపల్లి వేణు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, అలిషెట్టి మదన్ మోహన్, షఫీ హనుమంతు పటేల్, లక్ష్మణ్, సట్ట శ్రీనివాస్, రాజిరెడ్డి తో పాటు గాజుల శ్రీనివాస్, హరీష్, పిట్టల శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు హామీలు సత్వరం నెరవేర్చాలి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, సెప్టెంబర్ 3:** ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టీజీ ఈ జేఏసీ నేతలకు సర్కారు మంగళ వారం ఇచ్చిన హామీలు సత్వరం నెరవే ర్చాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఉద్యోగుల ఆరోగ్య పథకం పై వారంలో విధివిధానాలు ఖరారు చేస్తామని,జేఏసీ నేతలు ప్రతిపాదించిన డిమాండ్లను దశలవారీగా పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘం,అధికారుల కమిటీ ఇచ్చిన హామీ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యాచరణ ఫలితమేన్నారు.ఏంతో ఆశతో ఎదురుచూస్తున్న పీఆర్సీ పై కూడా ప్రభుత్వం ప్రకటన చేయాలని ,పెన్షనర్ల సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,సహాయ అధ్యక్షుడు బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,కట్ట గంగాధర్ , తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి సరిపడ
# యూరియా అందచేయాలి




**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 3 :** జిల్లాలో వ్యవసాయానికి సరిపడ యూరియా అందించాలని, బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టాలని, వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి. తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు.బుధవారం కోరుట్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి 10.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని, అయితే ఇప్పటివరకు 9.50 లక్షల మెట్రిక్ టన్నులే వచ్చాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల యూరియా కొరత ఏర్పడి రైతులు కష్టాలు పడుతున్నారని విమర్శించారు. యూరియా బస్తాలను బ్లాక్ మార్కెట్‌లో రూ. 800 వరకు అమ్ముతున్నారని, కొన్ని మందుల దుకాణాలు వేరే వస్తువు కొంటేనే యూరియా ఇస్తున్నాయని ఆరోపించారు. వెంటనే అటువంటి దుకాణాలను సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గణపయ్య సన్నిధిలో తహసిల్దార్ సిఐ పూజలు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 3 :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీలో గణేశ మండపం వద్ద బుధవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్, తహసిల్దార్ కనకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో వాడవాడల ఉత్సాహంతో యువత నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. నిమజ్జన సమయంలో జాగ్రత్తగా



ఉండాలని, ముఖ్యంగా ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. యువత నిమజ్జనం సమయంలో మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనల ప్రకారం గణపతి నిమజ్జనం చేయాలని సూచించారు. నిర్వాహకులు మున్సిపల్ పోలీస్ అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జున్నోజు సంధ్య- సందీప్, తేజ -సంపత్, అనుపమ - శ్రీధర్ సంయుక్తంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు యూనస్ అహ్మద్ అలీ, రాధాకృష్ణ, విగ్రహదాత కొలిపాక నిర్మల, శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు పిన్ రెడ్డి సుభాషిని-సదాశివ రెడ్డి, జున్నోజు భాస్కర్ -శ్యామల, వద్లూరి ధనలక్ష్మి- సుదర్శన్, తాటిపాముల స్వరూప-దేవేందర్, శరణ్య, జోన్నోజు లవన్, తిప్పర్తి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న విజ్జన్న

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 3 :** వినాయక నవత్రులను పురస్కరించుకొని బుధవారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి రాఘవపూర్,మున్సిపల్ పరిధిలో పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి ఆయా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే విజయరమణ



రావుని ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను న ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా మండపాల కమిటీ సభ్యులు, మహిళలు,భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గణిత, సైన్స్ జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

**-విజేతలకు సర్టిఫికెట్లు ప్రధానం**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 3 :** రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పెద్దపెల్లి జిల్లా స్థాయి గణిత, సైన్స్ క్విజ్ క్లబ్ కోసం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ బుధవారం పెద్దపల్లి బాలికల జడ్పిహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్,డిసిఈబి సెక్రటరీ డి.హనుమంతు, మండల విద్యాధికారి టి సురేందర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అరుణ పాల్గొని ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు.కార్యక్రమంలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన సుమారు నూట యాభై మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ పాల్గొన్నారు.పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల నుండి ప్రాథమికోన్నత స్థాయిలో ఐదుగురు,సెకండరీ స్థాయిలో ఐదుగురు విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్కు ఎంపిక చేశారు. సెకండరీ పాఠశాల స్థాయిలో బి. విక్రాంత్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), కే. భువన శ్రీ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి), ఎన్. పరమేష్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), ఎస్. శ్రీ చరణ్ పీఎం శ్రీ (జెడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి),పి. అఖిల్ (టిజిఎంఎస్ లింగాపూర్),ఎలమెంటరీ స్థాయిలో బీ.తాగూర్ (జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని),ఎం.సిద్ధార్థ్ (జడ్పిహెచ్ ఎస్ వెంకటరావుపల్లి), ఎండి సాదుల్లా బడా (జెడ్పిహెచ్ఎస్ కనుకుల),సిహెచ్.



చైత్ర (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి), సిహెచ్ విజ్ఞ సాయి (టిజిఎంఎస్ ధరియాపూర్) రాష్ట్రస్థాయి గణిత, సైన్స్ టాలెంట్ టెస్ట్కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి మాధవి అభినందించి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు బహుకరించారు.నిర్వహించి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో గణిత ఫోరం సభ్యులు పి.హరి ప్రసాద్, అబ్దుల్ రావు,భరత్ రెడ్డి,జి. మోహన్, భౌతిక శాస్త్ర ఫోరం సభ్యులు జక్కం శ్రీనివాస్,ఆర్.రాజేశ్వరరావు, కే. జగదీశ్వర్ రెడ్డి, వంశీకృష్ణ, జీవశాస్త్ర ఫోరం సభ్యులు జి.అంజన్ కుమార్, సాధన,కె.మహిపాల్ రెడ్డి,డి. శంకరయ్య పాల్గొన్నారు.

# అన్నదానం మహా పుణ్యం - లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 3 :** గణపతి నవరాత్రి ఉత్స వాల సందర్భంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పలు గణపతి మండపాలను లయన్స్ క్లబ్ డైరెక్టర్,మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డితో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు భక్తుల



కోసం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్ర మంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు .క్లబ్ డైరెక్టర్,మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం గణనీయమైన పుణ్య కార్యం.లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుంటుంది అని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్స వాలు ఆనందభరిత వాతావరణాన్ని కలిగిస్తాయి.అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక భక్తులు,దాతలు పాల్గొన్నారు.

# ఫైనల్ ఓటర్ లిస్టును పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 03 :** ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ నోటీస్ బోర్డుపై అతికించిన ఫైనల్ ఓటర్లిస్టును ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పరిశీలించారు.ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీలో 14 వార్డులలో 3622 మంది పురుష ఓటర్లు 3955 మంది మహిళా ఓటర్లు మొత్తం 7577 ఓటర్లు ఫైనల్గా నమోదయి ఉన్నట్లు మండల రెవెన్యూ అధికారి సుజాత ఎంపీడీవో గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్లు ధ్రువీకరించారు.ఫైనల్ ఓటర్ లిస్టులో చాలాకాలంగా మృతి చెందిన వారి పేర్లు తొలగించి ఉంటే బాగుండేదని వారు అభిప్రాయపడ్డారు.ఫైనల్ ఓటర్ లిస్టును పరిశీలించిన వారిలో ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్రెడ్డి, నంది కిషన్, ఎడ్ల రాజకుమార్ ,అంతేర్పుల గోపాల్,మిరియాల్ కర్ చందు, రాజేష్,పందిల్ల శ్రీనివాస్ గౌడ్ ,గోలి పెల్లి పద్మారెడ్డి, గంట వెంకటేష్ గౌడ్, దీటీ బాలయ్యలు ఉన్నారు.

# గణేష్ నవరాత్రులలో అన్నదాన కార్యక్రమాలు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 3 :** హుజురాబాద్ పట్టణంలోని 26వ వార్డు ఇందిరా మార్గం సూపర్ బజార్లో 27 ఏళ్లుగా నిర్వహిస్తున్న గణేష్ మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు నిర్వహించారు.సూపర్ బజార్ రోడ్లో వ్యాపారులు, వైద్యులు,



ప్రజల సహకారం తో పెద్ద ఎత్తున గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. డా. పాంపాటి నాగలింగం, మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య - నర్సింహారెడ్డి, చీకోటి రాహుల్ కుటుంబసభ్యుల సహకారంతో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిది రోజులుగా కుంకుమ పూజ, అన్నదానం, భజనలు, కోలాట ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముషం సారంగపాణి, ఇనుగాల గోవర్ధన్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సంగెం రామస్వామి, శ్రీరామ శ్రీనివాస్, ముషం వెంకన్న, జడల మొగిలి, మురికి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పనులు పరిశీలించిన సుడా చైర్మన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 3 :** గణేష్ నిమజ్జనం కోసం అత్యవసరంగా కేటాయించిన 60 లక్షల 75 వేల రూపాయల పనులు అధికారులు వెంటనే పూర్తి చేయించాలన్న సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి.గణేష్ విగ్రహాలు నిమజ్జనానికై తరలి వెళ్తున్న క్రమంలో రోడ్డులల్లో గుంతలు పూడ్చుడానికి వివిధ నిమజ్జన ప్రాంతాలలో చదును చేసి మొరం మరియు డస్ట్ పోయడానికి సిసి రోడ్డు లలో కూడా గుంతలు పూడ్చుడానికి మున్సిపల్ సాధారణ నిధులనుండి అత్యవసరంగా టెండర్లు పిలిచి కేటాయించిన 60 లక్షల డెబ్బై అయిదువేల రూపాయల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు.విద్యానగర్ శ్రీరాంనగర్ కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. సమయం తక్కువ ఉన్నందున రాత్రి పగలు అని చూడకుండా వెంటనే పూర్తి చేయాలని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లను ఫోన్ ద్వారా పురమాయించారు.

# పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 03 :** ఎల్లారెడ్డిపేట మండలంలో కురిసిన వర్షాలకు పడైపోయిన పంట పొలాలను వ్యవసాయ అధికారులు బుధవారం పరిశీలించారు.సింగారం గ్రామంలో సుమారు 6 ఎకరాల వరకు పంట పొలాలకు నష్టం వాటిల్లినట్లు ఏ ఈ ఓ అనూష అంచనావేశారు.అదేవిధంగా బండలింగంపల్లి గ్రామంలో సుమారు పదహారు ఎకరాల వరకు పంటపొలాలకు నష్టం వాటిల్లినట్లు ఎఈవో శ్రీశైలం రికార్డ్ చేశారు. వెంకటాపూర్ లో సుమారు 8 ఎకరాల



వరకు పంట పొలాలకు నష్టం వాటిల్లినట్లు ఏ ఈ ఓ సాయి వైష్ణవి అంచనా వేశారు.ఎల్లారెడ్డి పేట , నారాయణపూర్ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాల మూలంగా పంట పొలాలకు నష్టం వాటిల్లినందున పంట పొలాలను పరిశీలించి పంట నష్టం అంచనాలు వేయాలని వ్యవసాయ అధికారులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ ను కోరారు, ఏఈఓ శ్రీశైలంతో బండ లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడు, ఏఎంసి డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలుచందర్ యాదవ్ రాజు తదితరులు ఉన్నారు,

# యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 3 :** సింగరేణి సంస్థ ఎఎల్ పి లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దుంపేటి ఆంజనేయులు మమత కుమారుడు సూరజ్ కృష్ణ,కుమార్తె శాన్వీ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని శివరామ్ నగర్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు ఆంజనేయులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం ,సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి పెద్ద ఆశీర్వాదం అవుతుంది అని తెలిపారు.ఉద్యోగ బాధ్యతను నిర్వహిస్తూనే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు,లయన్స్ క్లబ్



ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, అల్లంకి చంద్రమౌళి,కొట్టే రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు

# ప్రారంభించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్

### -మొదటి సభ్యత్వ నమోదు స్వీకరించిన ఆది శ్రీనివాస్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 03 :** రాజన్న సిరిసిల్ల జిల్లా లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్, వరాల దేవయ్య ఆధ్వర్యంలో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మున్నూరు కాపు కుల బందువైన ప్రభుత్వ విఫ్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మొదటి సభ్యత్వాన్ని స్వీకరించారు.ఎల్లారెడ్డిపేటలో కుల



బందువైన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోటఆగయ్య,జిల్లా మున్నూరుకాపు సంఘం ప్రచార కార్యదర్శి బండారి బాల్రెడ్డి,మాదా లక్ష్మీనారాయణలు సభ్యత్వాలను స్వీకరించారు.అనంతరం సభ్యత్వ నమోదుపైన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్, దేవయ్య లు మాట్లాడుతూ ఈ సభ్యత్వం మున్నూరు కాపు కుల బాంధవులు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని,దీనివల్ల రాష్ట్రంలో కాపుల సంఖ్య శాతం తేలిపోతుందని,మన హక్కుల కొరకు పోరాటం కొనసాగి స్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య,తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షులు ధూమాల శ్రీకాంత్ పటేల్, కల్లూరి రాజు, సిరిసిల్ల టౌన్ కౌన్సిలర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ పటేల్ అగ్గి రామన్న పటేల్ తోట శంకరన్న పటేల్ ఎర్రం ఎల్లన్న పటేల్ ఇప్ప పూల రాజు పటేల్ ఇప్ప పూల లక్ష్మణ్ పటేల్ పాల్గొన్నారు.

# చేయూత పెన్షనుల పంపిణీపై శిక్షణ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 3 :** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - పెద్దపల్లి జిల్లా, తేది: 03/09/2025 బుధవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ నందు చేయూత పెన్షన్ల పంపిణీ పై జిల్లాలోని సమస్త మున్సిపల్ కమీషనర్లకు,సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు,సమస్త మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లకు, సమస్త పంచాయతీ సెక్రెటరీలకు మరియు ముఖ గుర్తింపు పద్ధతి ఆధారముగా (ఎఫ్.ఆర్.ఎస్) పోస్టల్ పెన్షన్లు పంపిణీ



చేయు పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఒక రోజు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమములో వివిధ రకాల పెన్షన్ల మంజూరిలో పాటించవలసిన నియమ నిబంధనలు అర్హతలు మరియు పంపిణీ పై సెర్ప్ చేయత విభాగం డైరెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వార వివరించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో సెర్ప్ చేయూత పెన్షన్ విభాగం డైరెక్టర్ గోపాల్ రావ్,సెర్ప్ చేయూత పెన్షన్ విభాగం ఏ.పి.యం,పెద్దపల్లి జిల్లా అధనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) ,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణా ధికారి , అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ గారు, చేయూత పెన్షన్ ఏ.పి.యం సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# యాదవ సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజ,అన్నదానం



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 03 :** వీణవంక మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుంకుమ పూజ నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు మర్రి రవి యాదవ్,చిన్నాల ఐలయ్య, ముష్కే ఐలయ్య శ్రీనివాస్,రంజిత్,చిన్నాల శ్రీకాంత్,గెల్లుసందీప్, కౌశిక్, వంశీ,రాకేష్, గెల్లు సమ్మయ్య,గెల్లు రమేష్, నాగరాజు,మేడుధుల నాగరాజు,మేడదుల రాహుల్, శంకర్, మల్లెతుల సదానందం, తొట్ల రాకేష్, నాయీమ్, సాయి రనదీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న : జిఎంలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 3 :** సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో గల శ్రీశ్రీశ్రీ త్రయంబకేశ్వరాలయంలోని మహాగణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, పరిసర ప్రాంత ప్రజలు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి 108 రకాల నైవేద్యాలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని), సెప్టెంబర్ 03 :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అయిన ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని పట్టణంలోని విశ్వ బ్రాహ్మణ వీధిలో హనుమాన్ దేవాలయంలో నెలకొల్పిన గణనాథునికి బుధవారం 108 రకాల నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదేవిధంగా 108 పిండి ప్రమిదలతో



స్వామివారికి దీపారాధన నిర్వహించారు. ఆ విఘ్నేశ్వరుని కృప కటక్షాలు అందరిమీదా ఉండాలని స్వామి వారిని పూజించారు. విశ్వబ్రాహ్మణ మహిళా మణులు ఐఖ్యమత్యం చాటేలా అందరు కలిసికట్టుగా 108 రకాల ప్రసాదాలను ఇంటి వద్ద స్వయంగా తయారు చేసుకుని ఎంతో భక్తిశ్రద్ధలతో వాటిని తీసుకు వచ్చి వినాయకునికి సమర్పించారు. పూజారి మియాపురం వెంకటేశ్వర్లు స్వామివారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వ దించారు. ఏకాదశి సందర్భంగా అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ వీధి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 3 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యముతో మరణించిన కుటుంబాలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పరామర్శించారు. గోపులాపూర్ కు చెందిన సుద్దాల లింగన్న మరణించగా పరామర్శించి ఆయన కుటుంభ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండడంతో వేముల సుభాష్ 5వేలు, గోపులాపూర్ మాజీ సర్పంచ్ బల్గూరి రామారావు ప్రస్తుత అవసరాలకు 5 వేల ఆర్థిక సహాయంగా లింగన్న కుటుం బానికి అందజేశారు.వీరి పరిస్థితిని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ ఇల్లు మంజూరికి సహాయ పడతామని హామీ ఇచ్చారు. అదే విధంగా ఇటీవల మరణించిన అదే రాజవ్వ కుటుంబాన్ని కలిసి పరామర్శించిన వేముల సుభాష్ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బల్గూరి రామారావు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మరిపెల్లి రవీందర్ రెడ్డి,బీర్పూరి తిరుపతి, న్యాతరి రమేష్, గైని శ్రీను, కుంట మహేష్, గజ్జెల విజయ్, తదితరులు న్నారు.

## కిషన్ రావుపేట ప్రాథమిక పాఠశాలకు" ఏక్ పేడ్ మాకే నామ్ సర్టిఫికెట్స్"



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట ప్రాథమిక పాఠశాలలో వనమ హెూత్సవం,"ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే పాఠశాల ఆవరణ లోనర్సరీ నుండి పూల, పండ్ల మొక్కలు సేకరించి నాటించి ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేయడంతో విద్యార్థి పేరు తల్లి పేరుతో ఏక్ పెడ్ మాకే నామ్ సర్టిఫికెట్ ఆఫ్ పార్టిషిపేషన్ సర్టిఫికెట్స్ వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్మల గంగన్నతెలిపారు.మొక్కలు నాటి సంరక్షించే విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసి ప్రోత్సహిం చడంతో వనమహెూత్సవ కార్య క్రమం విజయవంతంగాముందు కు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి, మునీంద్ర, సిహెచ్ వనిత , ఎం శిరీష ,పి జమున,బి,భవాని, జై జైసింగ్ విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 03:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడ పోటీలను సెప్టెంబర్ 8,9,10 తేదీలలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్ ఆవరణలో నిర్వహించను న్నట్లు మండల విద్యాధికారి ప్రభాకర్, మండల కన్వీనర్ రాజకుమార్ తెలి పారు ఈ పోటీల్లో అండర్ 14,అండర్ 17,బాలబాలికలు ఉన్నత పాఠ శాలల కు చెందిన వారు పాల్గొన నున్నారు. సెప్టెంబర్ 8న, అండర్ 14,17, బాలికల కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ పోటీ లు, సెప్టెంబర్ 9న, బా లుర కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్ పోటీలు, సెప్టెంబర్ 10 న, అండర్ 14,17 బాల బాలిక లకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించ నున్నట్లు ఎంఈఓ తెలిపారు.ఈ క్రీడలు మండల పి,డి, పిఈటిలు, మహేష్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు.

## యూఏఈ అబుదాబిలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల,సెప్టెంబర్ 03 :** యూఏఈ (అబుదాబి) అల్ దాన రువైస్ సిటీలోని క్లీన్ కో క్యాంపులో వినాయక నవరాత్రి ఉత్సవాలు, అన్నదానం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా భక్తులు వినాయకుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని భాను పటేల్, ప్రసాద్, రాజేందర్, సాయికృష్ణ, వెంకటేష్, సత్యనారాయణ తదితరులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 3:** గణేష్ నిమజ్జనాల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని నాలుగో వార్డులో రహదారులు, పారిశు ధ్యం, వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కోరుట్ల మజ్లీస్ పార్టీ తరపున మున్సిపల్ కమిషనర్ జి. రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రటరీ, మోమిన్‌పురా వార్డు ఇంచార్జ్ అబ్దుల్ రహీం కమిషనర్‌ను కలిసి డ్రైనేజీ మూసివేత వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. అలాగే మస్జిద్ ముందు కంకర వేయడం, ప్రమాదకర ప్రాంతాల్లో చెట్లను తొలగించడం, రోడ్డు గుంతలను పూడ్చడం, హైమాక్స్ లైట్ల మరమ్మతు, స్మశానవాటిక పక్కన ఉన్న పార్కు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు అని తెలిపారు. ఎండీ అజీమ్, అమ్జాద్, అర్షద్, తజ్జముల్, అబూ బక్కర్, సమీర్, ఖలీద్, సురేష్, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గానకోకిల కళానికేతన్ 33వ వార్షికోత్సవం



**చురకలు విలే కరి, జగిత్యాల, సెప్టెంబర్ 3:** వివిధ రంగాల్లో అనుభవ మున్న ఎందరో కళాక రుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి సమాజానికి పరిచయం చేసిన గానకోకిల కళానికేతన్ 33 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్లో సాయంత్రం 6 గంటలకు 33 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు మాన్యం రవికుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 20 మంది కళాకారులూ, సామాజిక వేత్తలకు నంది పురస్కారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు.

## పిఆర్‌టియు నూతన అధ్యక్షుడుగా మందాడి శ్రీధర్ రెడ్డి




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పిఆర్టియు నూతన అధ్యక్షులు గా మందాడి శ్రీధర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఇదివరకు అధ్యక్షులు గా కొనసాగిన చింత పండు నర్సింగంఉద్యోగవిరమణ పొందడం,మరికొంతమంది పదో న్నతి పై వేరే మండలాలకు బది లీపై వెళ్లినందున నూతన కార్య వర్గం ఎంపిక అనివార్యమైంది. ప్రధాన కార్యదర్శి గా మ్యాక శ్రీనివాస్, మండలఆర్గనైజింగ్ కార్యదర్శిగా దామెర ప్రమోద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గా వడ్లకొండ నాగయ్య , జిల్లా కార్య దర్శిగా ముద్దసాని జయాకర్ లను నూతనంగా నియమించిన ట్లు పి ఆర్ టి యు జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్నాథ్ రెడ్డి లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని వారు అభినందిం చారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**చురకలు విలేకరి, ఎండపల్లి, సెప్టెంబర్ 3:** విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన ఎండపల్లి మండలం మారేడుపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లింగాల చిన్నయ్య అనే రైతు మంగళవారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రంలో పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్ళాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో బుధవారం ఉదయం కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నాడని తెలిపారు మృతుడు భార్య సుశీల ఇచ్చినా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్టు బసంత్ నగర్ ఎస్సై ఆర్.స్వామి తెలిపారు.

## ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

### -మండల విద్యాధికారి ప్రభాకర్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 03:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్,ఉపాధ్యా యుడు మహేష్ లు సొంతడబ్బులు ?10,000 వెచ్చించి ఏర్పాటు చేసిన పాఠశాల నేమ్ బోర్డును బుధవారం మండలవిద్యాధికారి ప్రభాకర్ ప్రారంభించి అభినందించారు. స్వంత డబ్బులతో తాము పనిచేస్తున్న పాఠశాలకు సేవలు అందిస్తూ మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొన్నారు.మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో వినూతన కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యా యులను ఎంత అభినందించిన తక్కువేనన్నారు. అనంతరం పాఠశాలఆవరణలోమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నందయ్య, సిఆర్పి వెంకటేష్, గ్రామ పెద్దలు బర్పాటి జనార్ధన్ గోపతి నరేష్, పందిగిరి రమేష్, అజయ్, అభిషేక్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి 108 రకాల నైవేద్యాలు



**చురకలు విలేకరి, కో రుట్ల, సెప్టెంబర్ 3:** కోరుట్ల పట్టణంలోని ఝూన్సీ రోడ్‌లో గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్స వాల సందర్భంగా వినా యకునికి 108 నైవేద్యాలతో సమర్పించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, వినాయకుని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణలో.."కవితక్క"కు లభించని మద్దతు

**కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్**

గులాబీ పార్టీలో చెలరేగిన కల్వకుంట్ల కవిత అలజడి నేపథ్యంలో ఆమెకు ఉత్తర తెలంగాణ నుండి ఊహించిన మద్దతు ఎక్కడా లభించ లేదు.గత కొద్ది రోజులుగా బి ఆర్ ఎస్ పార్టీ లో కవిత ఎపిసోడ్ ఉత్కంఠను రేపుతున్న విషయం తెలిసిందే. ఆమె హరీష్ రావు, సంతోష్ లపై తీవ్రమైన ఆరోపణలు బుధవారం హైదరాబాదులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో చేశారు. కవిత బహిష్కరణ నేపథ్యంలో ఆమెకు బిఆర్ఎస్ కు బలమైన కేడర్ ఉన్న ఉత్తర తెలంగాణలో ఏ విధమైన స్పందన ఉంటుంది? అన్న విషయమై ఆయా రాజకీయ పార్టీలు ఉత్కంఠతో ఎదురు చూశాయి.కానీ ఆమెకు పూర్వ కరీంనగర్, వరంగల్,ఆదిలాబాద్ నిజామాబాద్,ఖమ్మం జిల్లాల నుండి ఎక్కడా ఊహించినంత మద్దతు లభించలేదు.దీంతో పార్టీ కేడర్ అంతా..



గులాబి అధినేత కెసిఆర్,కేటీఆర్, హరీష్ రావు లకు సంఘీభావంగానే నిలిచి నట్లయింది.పలువురు నేతలు బహిరం గంగానే కవిత తీరును విమర్శించారు. నిజానికి కవిత నిజామాబాద్ ఎంపీగా పనిచేసి ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. అయినప్పటికీ జగిత్యాల కోరుట్ల మెట్పల్లి తదితర నియోజకవర్గాల నుండి ఎక్కడ ఊహించిన అంత స్పందన కనిపించలేదు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షురాలిగా పని చేసిన కవితకు కోల్బెల్ట్ ఏరియా నియోజకవర్గాలైన..రామగుండం, చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, భూపాలపల్లి, కాగజ్నగర్ తదితర నియోజకవర్గాల నుండి కూడా పెద్దగా కార్యకర్తలు ఎవరు ఆమె వైపు వెళ్లలేదు.అలాగే ఇన్నాళ్లు కవిత వెంట తిరిగిన మహిళ నేతలు కూడా కవితకు దూరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యేలు ఉన్న హుజురాబాద్,కరీంనగర్, కోరుట్ల, జనగామ తదితర నియోజకవర్గాల నుండి కూడా కవితకు వ్యతిరేకంగానే స్పందించారు. పూర్వ కరీంనగర్ జిల్లా సిరిసిల్ల నుండి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే.

**హరీష్ రావుకు సంఘీభావం ప్రకటించిన నేతలు**

మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పై కవిత తీవ్రమైన విమర్శలు చేసిన నేపథ్యంలో.. అందరూ హరీష్ రావుకు సంఘీభావంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. కవిత గతంలో హరీష్ రావు గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు.. ప్రస్తుతం మాట్లాడిన మాటలను షేర్ చేశారు. హరీష్ రావు విదేశాల్లో ఉన్న నేపథ్యంలో ఆయన హైదరాబాద్కు రాగానే పెద్ద ఎత్తున వెళ్లి ఆయనను కలిసి సంఘీభావం తెలిపేందుకు హుజురాబాద్ నియోజకవర్గం నేతలు సన్నద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇది కుటుంబ సమస్యగా భావించిన కొందరు గులాబీ నేతలు తదనంతర పరిణామాలు ఎలా ఉంటాయో అనే కోణంలో కవితపై పెద్దగా విమర్శలు చేయలేదు. ఏది ఏమైనా బి ఆర్ ఎస్ తో పాటు.. ఆయా రాజకీయ వర్గాల్లో.. కవిత సస్పెన్షన్, ఆమె పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన అంశం హాట్ టాపిక్ గా మారింది.

## బాధ్యతలు స్వీకరించిన సెర్ప్ సీసీలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 3 :** కమాన్‌పూర్ సర్ఫ్‌లో పనిచేసే కమ్యూనిటీ కోఆర్డినేటర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.తమ్మెడవేణి మల్లయ్య, చిలకలపల్లి బిక్షపతి లు బాధ్యతలు స్వీకరించారు. మల్లయ్య జూలపల్లి మండలం నుండి ఇక్కడికి బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన ఎల్లమ్మ ముత్తారంకు బదిలీపై వెళ్ళింది. చిలకలపల్లి బిక్షపతి అంతర్గాం నుండి కమాన్ పూర్ కు రాగ ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ పెద్ద పెల్లికు బదిలీపై వెళ్లారు. అలాగే నెలరోజుల క్రితం ఇక్కడ పనిచేసిన ఐకెపి ఎపిఎం శైలజ శాంతి పెద్ద పెల్లికి బదిలీ కాగా ఆమె స్థానంలో సిహెచ్ పద్మ బాధ్యతలు స్వీకరించారు.బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ఐకెపి సీసీగా బదిలీపై వచ్చిన చేలకలపల్లి బిక్షపతిని కమాన్‌పూర్ హైస్కూల్ మిత్రులు నాయిని గంగాధర్, జాబు సతీష్ కుమార్, కోలేటి శివ కుమార్, రేవెల్లి శంకర్,పిట్టల తిరుపతి,మెడగొని విజయ్‌కుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన సభకు తరలిన బీజేపీ నేతలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 03 :** కరీంనగర్‌లో జరిగిన బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షుల సమ్మేళన సభకు ఎల్లారెడ్డిపే ట మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్ళారు. సభకు బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కరీంనగర్ పార్ల మెంట్ సభ్యులు కేంద్రహెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాలొన్నారు.

## హనుమాన్‌నగర్‌లో మహా అన్నప్రసాద వితరణ



**చురకలు ప్రతినిధి,హనుమకొండ సెప్టెంబర్ 03 :** హనుమకొండ హనుమాన్ నగర్ లో బుధవారం శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శ్రీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎనిమిది రోజులుగా గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం అన్న ప్రసాద వితరణ చేపట్టగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోసోమ సుందర్, దాసి రామప్ప-సుజాత, చింతకింది రాజారాం- శ్రీలక్ష్మి, కె. అశోక్, కంకనాల రాజిరెడ్డి-రమాదేవి, కోరుట్ల రఘు - సధ్య,వేణు,డి.శోభన్, విగ్రహదాత కామారపు అశోక్ - లావణ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి 108 నైవేద్యాలు సమర్పణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 3 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని విద్యానగర్ వినాయక మండపంలో 108 రకాల నైవేద్యాల ను స్వామివారికి సమర్పించినారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొందరు భక్తులు స్వామి వారి వద్ద 108 వివిధ రకాల నైవేద్యాలు తీపి పదార్థాలు పండ్ల పదార్థాలు వంటివి స్వామివారికి సమర్పించారు. అనంతరం మహిళలు భారీ ఎత్తున హాజరై పూజలను నిర్వహించారు.ఈనెల 5న గణేష్ నిమజ్జనం కానుండడంతో మండపాల వద్ద పలువురు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి మహిళా పోలీస్ స్టేషన్



**-రామగుండం సిపిఅంబర్ కిషోర్ ఝ**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 3 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపెల్లి జోన్ మహిళా పోలీస్ స్టేషన్ ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ పెద్దపల్లి డిసిపి కరుణాకర్‌తో కలిసి సందర్శిం చారు.ఈ సందర్భంగా సిపి మాట్లా డుతూ...మహిళల సమస్యల పరిష్కారం కోసం నూతనంగా మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు తర్వాత పరిస్థితుల గురించి ఇంకా ఏ విధంగా ప్రజలకు సాయం చేయగలం ఎలాంటి సమస్యలు ఉన్నాయని తెలుసుకోవడానికి రావడం జరిగిందని తెలిపారు. నూతన మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం మహిళలకు వాళ్లకు సంబంధించిన బాధలు చెప్పడానికి వీలుగా,చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారం రక్షణ భద్రత కోసం అన్నారు.మహిళల సమస్యలు తెలుసు కోవడానికి మహిళా అధికారులను కూడా ఇక్కడ నియమించడం జరిగింద న్నారు.పెద్దపెల్లి జోన్ పరిధిలో మహిళా లు కుటుంబాల సమస్యలు ఏమైనా ఉంటే మహిళా పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరని తెలిపారు.సిపి పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ,ఇన్స్పెక్టర్ పురుషోత్తం, ఎస్ఐ రవళి,రాజమణిలు ఉన్నారు.

## కుక్కలు,,,,బాబోయ్ కుక్కలు,,,,

**-బొప్పాపూర్‌లో తీవ్రమైన వీధి కుక్కల బెడద**

**-చిన్నా పెద్ద తేడా లేకుండా కాటు వేస్తున్న కుక్కలు**

**-బైక్‌కు అడ్డు రావడంతో జూనియర్ లెక్చరర్‌కు గాయాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 03 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలో వీధి కుక్కల బెడద తీవ్ర మయింది.చిన్నా పెద్ద తేడా లేకుండా అందరిపై వీధి కుక్కలు దాడి చేస్తూ కాటు వేస్తుండటం తో మండలంలోని పలు గ్రామాలకు చెందిన చిన్నారులు,వ్యక్తులు కుక్క కాటుకు గురవుతూ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు.మండలంలోని బొప్పాపూర్ గొల్లపల్లి గ్రామాలలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగి పోయి రహదారులపై పదుల సంఖ్యలో విచ్చల విడిగా సంచరిస్తున్నాయి.గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ రహదారి వెంట వెళుతున్న వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి.ఇటీవల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు భాస్కర్ పై కుక్కలు దాడి చేసి గాయపర్చాయి .బొప్పా పూర్ గ్రామానికి చెందిన నీరటి విష్ణు ప్రసాద్ ఎల్లారెడ్డి పేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్నాడు.బుధవారం రోజు వారిగా విధులకు వెళుతున్న సమయంలో ఒక్క సారిగా కుక్కలు అతని బైక్ కు అడ్డు రావడంతో అతడు బైక్ పైనుండి కింద పడి గాయపడ్డాడు.అలాగే ఇటీవల నారాయణ పూర్,ఎల్లారెడ్డిపేట గ్రామాలకు చెందిన చిన్నారులను, మహిళలను కుక్కలు దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడ్డ సంఘటనలు ఉన్నాయి.గ్రామాలలో తీవ్రమైన కుక్కల బెడదను నివారించి ప్రజలను కుక్కల బారి నుండి కాపాడాలని పంచాయతీ కార్యదర్శులను ప్రజలు కోరుతున్నారు.



